క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హన్మకొండ: హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో ఈనెల 13న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేస్తున్నందున నగరంలో ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు సబ్‌స్టేషన్ల వారీగా విడతలుగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిబంధనలు పాటించని బార్‌షాపులు

న్యూశాయంపేట: నిబంధనలు పాటించని బార్‌షాపులపై చర్య తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ రాంనగర్‌లోని కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని అనేక బార్‌షాపులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. 24 గంటలు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమావేశంలో నాయకులు కిషోర్, సురేందర్, చిరంజీవి, కరుణాకర్, అనిల్, సురేష్, సంతోష్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి



కాశిబుగ్గ: 35వ డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్‌కుమార్ కోరారు. ఈమేరకు దేశాయిపేట ఫిల్టర్‌బెడ్‌లో గ్రేటర్ వరంగల్ వాటర్ ఇన్‌చార్జ్ ఎస్ఈ ప్రవీణ్ చంద్రతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొన్నినెలలుగా శివనగర్, పుప్పాలగుట్ట వాటర్ ట్యాంక్‌లకు ధర్మసాగర్ నుంచి తాగునీరు సరిగా సరఫరా కావడం లేదని తెలిపారు. శివనగర్ అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులతో మసీదు వద్ద తరుచూ పెద్ద పైపులైన్ పగిలిపోయి నీరు వృథాగా పోతోందని చెప్పారు. డివిజన్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, ఏఈలు అబిబ్, ముజిమిల్ ఉన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించండి



హసన్‌పర్తి: గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని మడిపల్లి వాసులు కోరారు. ఈమేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. అంతర్గత రోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

మార్కెట్‌లోకి కియా న్యూ సోనెట్



రామన్నపేట: ఇండియా ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా మోటార్స్ నూతన కియా సోనెట్ కారును వరంగల్ మాలికియా షోరూమ్‌లో సెంట్రల్ పోలీసు ఏసీపీ సంతోష్‌చంద్ర, మట్టెవాడ ఎస్సై నవీన్ చేతుల మీదుగా మార్కెట్‌లోకి షోరూం ప్రతినిధులు శనివారం విడుదల చేశారు. కియా న్యూ సోనెట్ కారులో అనేక అత్యాధునిక హంగులు ఉన్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికశాఖ డైరెక్టర్‌కు అభినందనలు

కాజీపేట / కాజీపేట అర్బన్: కార్మికశాఖ రాష్ట్ర డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ ఆదిత్యను 31వ డివిజన్ న్యూశాయంపేటకు చెందిన శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యాం సుందర్ హైదరాబాద్‌లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని, పథకాలను అందజేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో మరణించిన 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన బొక్క రవీందర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులను ఓదార్చారు. అలాగే, భీమారానికి చెందిన సంగాల జగన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీల్ కుమార్, రజిత, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, వల్లాల శ్రీకాంత్, బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్ తదితరులు ఉన్నారు.

హనుమకొండ కలెక్టరేట్‌లో ముగ్గును పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



బల్దియా కార్యాలయం వద్ద కమిషనర్ రిజ్వాన్ బాషా..



కాజీపేట: బన్ను ఇన్‌స్టిట్యూట్‌లో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా..



సంక్రాంతి పర్వదిన సంబురాలు

నగరవ్యాప్తంగా సంక్రాంతి సంబురాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలు, కళాశాలలు, పలు డివిజన్లలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీక అని పలువురు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



టీఎస్ఎస్పీలో ప్రత్యేక వేషధారణలో చిన్నారులు



ప్రశాంత్‌నగర్ కాలనీలో బహుమతుల ప్రదానం



చాణిక్య విద్యానికేతన్ హైస్కూల్‌లో..



వికాస్‌నగర్‌లోని కౌటిల్య స్కూల్‌లో..



భవానినగర్‌లోని సన్‌షైన్ ప్లే స్కూల్‌లో..



సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో..



ఎల్‌బీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో..



మడికొండలోని ఏఆర్ఆర్‌నగర్‌లో..



కరీమాబాద్ న్యూకౌటిల్యాస్ స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



శివనగర్ ఏకశిల డీజీ స్కూల్‌లో..

అలిశెట్టి ప్రభాకర్‌కు కవుల నివాళి



హన్మకొండ కల్చరల్: 'మరణం నా చివరి చరణం కాదని, సమరమే నా అంతిమ చిరునామా' అంటూ ప్రజల వైపు నిలబడిన కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని పలువురు కవులు తమ కవితలతో ఆయనకు నివాళులర్పించారు. హనుమకొండ నక్కలగుట్ట కాళోజీ విగ్రహం వద్ద తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లెల్ల రాజయ్య మాట్లాడుతూ తన జీవితాంతం ప్రజల వైపు నిలబడి అక్షరాలను మంటలుగా మండించి కవిత్వాన్ని పండించిన మహాకవి అలిశెట్టి ప్రభాకర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కవులు సాధు మహేందర్, ఆనందాచారి, రాంబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కాజీపేట రూరల్: జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాల వాల్‌పోస్టర్లను కాజీపేట సెయింట్ గ్యాబ్రియల్ హైస్కూల్ వేదికపై శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక కాజీపేట మండల ప్రధాన కార్యదర్శి పాల కుమారస్వామి మాట్లాడుతూ ప్రజల్లోని మూఢ విశ్వాసాలను పారద్రోలడానికి జనవిజ్ఞాన వేదిక ఎంతగానో కృషి చేస్తోందని వివరించారు. అందులో భాగంగా విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని పాలిశెట్టి మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానికి కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని కొనియాడారు. శారద, రమాదేవి, శిరీష, చైన్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైష్ణవాలయాల్లో వైభవంగా కుడారై ఉత్సవం



ఎక్సైజ్ కాలనీ వేంకటేశ్వరాలయంలో..



వికాస్‌నగర్‌లోని గోదామాధవ ఆలయంలో..

హన్మకొండ కల్చరల్: ధనుర్మాసోత్సవంలో భాగంగా జిల్లాలోని పలు వైష్ణవ సాంప్రదాయ దేవాలయాల్లో కుడారై ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయాల్లో స్వామివారికి పాయస నివేదనలు చేశారు. వరంగల్‌లోని బాల వేంకటేశ్వరస్వామి దేవాలయం, గోపాలస్వామి గుడి, కాశిబుగ్గ రంగనాథస్వామి ఆలయం, గీతాభవన్, గోవిందరాజుల గుట్ట, హనుమకొండలోని సీతారామచంద్ర స్వామి కోవెల, రెవెన్యూ కాలనీ రామాలయం, రెడ్డికాలనీ అభయాంజనేయ స్వామి దేవాలయం, అదాలత్ వెనుక ఉన్న శ్రీదేవి భూదేవి సహిత నీలావేంకటేశ్వర స్వామి, ఎక్సైజ్ కాలనీ, టీచర్స్‌కాలనీ, ఎన్ఈఓ కాలనీల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పాయస పరమన్నాలు నివేదించారు. కృష్ణపరమాత్మకు అమృతం వంటి పాయసాన్ని నివేదించే పండుగే కుడారై పండుగని, భక్తితో కొలిసే వారికి పరమాత్ముడు అమృతం వంటి పరమానందాన్ని అనుగ్రహిస్తాడని గోదామాధవ ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకుడు ఆరుట్ల శ్రీనివాసాచార్యస్వామి ఉద్బోధించారు. హనుమకొండ వికాస్‌నగర్‌లోని గోదామాధవ ఆధ్యాత్మిక కేంద్రంలో శుక్రవారం ఉదయం ఆపదుద్ధారక స్వామిని వివిధ పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 పాత్రల్లో పాయసం నివేదించారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఎంజీఎం: యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో ఎయిడ్స్, టీబీ, బ్లడ్ డొనేషన్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో వరంగల్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారం జరిగిన పోటీల్లో రీజనల్ స్థాయిలో విజేతలైన నాలుగు జట్లతో పోటీపడి ద్వితీయ స్థానాన్ని సాధించిన గండి సహస్ర, నలిమెల అక్షయకు డీఎంహెచ్ఓ సాంబశివరావు, తదితరులు ఫోన్‌లో అభినందనలు తెలిపారు.



ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు

గుడిసెల కూల్చివేత అప్రజాస్వామికం



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

న్యూశాయంపేట: నగరంలోని గోపాల్‌పూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకుంటే, వాటిని అధికారులు కూల్చివేయడం అప్రజాస్వామికం అని పార్టీ నాయకులు విమర్శించారు. పేదలకు గూడు కల్పించాలని కోరుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును హనుమకొండ సుబేదారిలోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గుడిసెవాసులకు పట్టాలిచ్చి పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చక్రపాణి, చుక్కయ్య, ఉప్పలయ్య, వీరన్న, వెంకట్, రాములు, సంపత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే విజ్ఞానం

హన్మకొండ: విద్యతోనే విజ్ఞానం కలుగుతుందని కాకతీయ యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి అన్నారు. బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్ నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో కళాంజలి –2024 కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకనుగుణంగా సాధన చేయాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ కళలు తమలోని సృజనాత్మకతకు నిదర్శనం అని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆమన్ సచన్, వైస్ ప్రిన్సిపాల్ జయప్రకాశ్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మాధవీలత, గాయత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న బంక సరళయాదవ్

హన్మకొండ: మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలను హనుమకొండ గోకుల్‌నగర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళయాదవ్ కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లలిత, స్వరూప, చాముండేశ్వరి, సమత, మేరీ, రజిత, సుజాత, శృతి, సృజన పాల్గొన్నారు.

మాలధారుల ఇరుముడి

కాజీపేట: కాజీపేట పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో 80మంది మాలధారులు శుక్రవారం మండల పూజలు పూర్తిచేసిన అనంతరం శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప ఆలయంలో గొలనకొండ శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడిధారణ కార్యక్రమం కనులపండువగా సాగింది.

టీఎన్జీఓస్ కాజీపేట కార్యవర్గం

కాజీపేట: టీఎన్జీవోస్ భవనంలో కాజీపేట యూనిట్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కుమారస్వామి, రవీందర్, కోశాధికారిగా చేరాల మాధవి ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, రామునాయక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం వ్యవస్థాపకుడికి శ్రద్ధాంజలి

మడికొండ: పద్మశాలి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రమా శ్రీనివాస్‌కు మడికొండ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో శుక్రవారం నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మడికొండ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నామని కుమారస్వామి, ప్రచార కార్యదర్శి కామని మల్లేష్, పోతరాజు ప్రకాష్, చిదురాల వెంకటేశ్వర్లు, బిల్ల లింగయ్య, కన్నె మల్లేశం, పొట్ల బత్తిని సారంగపాణి, తాటిపాముల సత్యనారాయణ, వంగ రమేష్, నామని శివ పాల్గొన్నారు.

గృహహింస చట్టంపై అవగాహన

హన్మకొండ చౌరస్తా: వేధింపులకు గురవుతున్న మహిళలకు కేంద్రం ప్రభుత్వం 2005లో తీసుకొచ్చిన గృహహింస చట్టం రక్షణ కవచం లాంటిదని సఖి వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ ఏ.శ్రీదేవి తెలిపారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ మచిలీబజార్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్లకు గృహహింస చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ 2007లో రాష్ట్రంలో అమలులోకి వచ్చిందని అన్నారు. చట్టం అమలు కోసం బాధితులకు సత్వర న్యాయం కోసం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీని రక్షణాధికారిగా నియమించినట్లు తెలిపారు. బాధిత మహిళలకు న్యాయం అందించేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. కార్యక్రమంలో సఖి కేంద్రం కేస్ వర్కర్ వినీల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న శ్రీదేవి

విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో అనిత



సభలో మాట్లాడుతున్న లింగారెడ్డి

విద్యారణ్యపురి: విద్యార్థి దశ నుంచే డీటీఎఫ్ సీనియర్ కార్యకర్త అనిత ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు లింగారెడ్డి అన్నారు. ఉపాధ్యాయురాలుగా అనిత స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో హనుమకొండ మండల డీటీఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ అధ్యక్షతన విద్యా సదస్సు, అనితకు అభినందన సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమంలో పూర్తికాలం పనిచేయాలని ఆకాంక్షించారు. డీటీఎఫ్ అకడమిక్ సెల్ కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ అశాస్త్రీయమైన తొలిమెట్టు, ఉన్నతి విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యమం మహిళల పాత్ర – సవాళ్లు అనే అంశంపై అధ్యాపక జ్వాల సంపాదకురాలు కళావతి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో మహిళల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు.

స్వామి వివేకానందుడికి ఘన నివాళి

స్వామి వివేకానంద జయంతిని నగరవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందుడి ఆశయాలను ప్రతిఒక్కరూ ఆచరించాలని పలువురు సూచించారు. ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.

– సాక్షి నెట్‌వర్క్



వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా



కేడీసీలో..



నివాళులర్పిస్తున్న వినయ్‌భాస్కర్, నాయకులు



సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో..



తిమ్మాపురంలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



వరంగల్ చింతల్‌లో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేస్తూ..



హసన్‌పర్తి: దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శివకుమార్

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం



కేయూ క్యాంపస్: దేశంలో ఆధునిక భావాల పెంపుదలకు కృషిచేసిన మొదటి మహిళా అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శమని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య కొనియాడారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని కళాశాలలో మహిళా అధ్యాపకులను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళాదేవి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.